# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన తేది. 31.8.2014.

సినీ దర్శకుడు బాపు మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దర్శకుడిగా, చిత్రకారుడిగా, రచయితగా బాపు సినీ, కళా, సాహిత్య రంగాలకు ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆయన లేని లోటు భర్తీ చేయలేనిదని అన్నారు. బాపు మరణం తెలుగు ప్రజలకు, సినీ రంగానికి, సాహిత్య లోకానికి తీరని లోటని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం